PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 07-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 62 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## చెత్త ఎవరిది - సత్తా ఎవరిది?

### రేవంత్‌కు కేటీఆర్ ఓపెన్ చాలెంజ్

"పదేండ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ హయాం ఎవరి పనితీరు మెరుగో ప్రజలే నిర్ణయించాలి"

"సమయం, స్థలం మీరు చెప్పండి–కమాండ్ కంట్రోల్, గాంధీభవన్, అసెంబ్లీ ఎక్కడైనా రెడీ"

జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక విడుదలలో కేటీఆర్ సవాల్

"మా కాలంలో 42 ఫ్లైఓవర్లు, మీ పాలనలో ఒక్క రోడ్డు పూడ్చారా?"

"లక్ష ఇళ్లు కట్టాం, మీరు ఒకదైనా నిర్మించారా?"

"రేవంత్, మోదీ బంధం ఫెవికాల్‌లా గట్టిది"

"ఫార్ములా-ఈ కేసులో లైడిటెక్టర్ టెస్టుకూ సిద్ధం"

హైదరాబాద్, నవంబర్ 5: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర రాజకీయాలను వేడెక్కించారు. "గత దశాబ్దంలో మా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ఈ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ చేసిన పనులు – ఓపెన్‌గా పోల్చుకుందాం. చెత్త ఎవరిది, సత్తా ఎవరిది ప్రజలు చూద్దాం," అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన సవాల్ విసిరారు.

**స్థలం మీది, సమయం మీది - మేము సిద్ధం**

జూబ్లీహిల్స్ ప్రగతి నివేదికను తెలంగాణ భవన్‌లో విడుదల చేసిన కేటీఆర్ మాట్లాడుతూ, చర్చ కోసం ప్రదేశం, సమయం నిర్ణయించడాన్ని రేవంత్‌కే వదిలారు. "కమాండ్ కంట్రోల్ సెంటర్ కావొచ్చు, గాంధీభవన్ కావొచ్చు, అసెంబ్లీ అయినా సరే – ఎక్కడైనా సిద్ధం" అన్నారు. హైదరాబాద్‌లో తమ పాలనలో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటికే రిబ్బన్ కట్ చేస్తోందని విమర్శించారు. "ఈ రెండేళ్లలో కొత్తగా ఒక్క రోడ్డు వేసారా?

(మిగతా 2వ పేజీలో)

### సవాళ్లు విసరడమే.. వాటినుంచి తప్పించుకోవడమే

# కేటీఆర్ స్వభావం: సీఎం రేవంత్

చర్చలకు సవాల్ విసిరి మాయమవడం కేటీఆర్‌కు అలవాటని వ్యాఖ్య

కేంద్రం బీజేపీ పాలిత రాష్ట్రాలకు మక్కువ, తెలంగాణపై వివక్ష - రేవంత్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు కోరిన సీఎం

మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, గోదావరి జలాలపై కేంద్రాన్ని ప్రశ్నించిన రేవంత్

"కిషన్‌రెడ్డికి ధైర్యం ఉంటే డిపాజిట్ కాపాడుకోగలడో చూద్దాం" అని సవాల్

"అజహరుద్దీన్‌కు హోదా ఇస్తే కిషన్‌రెడ్డికి సమస్యేంటి?" అని ప్రశ్న



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి దూకుడు చూపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ "సవాల్ విసరడమే కానీ వాటిని ఎదుర్కోలేక పారిపోవడం" తన సహజ స్వభావమని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం రాత్రి షేక్‌పేట, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో రోడ్‌షోలు, మూలమలుపు సభల్లో మాట్లాడిన రేవంత్ – "గంజాయి, డ్రగ్స్ టెస్టులపై నేను ఆరు గంటలు వేచి చూశా. కానీ కేటీఆర్ రాలేదు. అసెంబ్లీలో చర్చలు కోరినా, తండ్రి కొడుకులు ఇద్దరూ తప్పించుకున్నారు" అని విమర్శించారు.

**కేంద్రంపై విరుచుకుపడ్డ సీఎం**

బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్, యూపీ, ఢిల్లీ రాష్ట్రాలకు కేంద్రం మద్దతు ఇస్తూ, తెలంగాణకు మాత్రం అన్యాయం చేస్తోందని ఆయన ఆరోపించారు. "అక్కడ రివర్‌ఫ్రంట్‌లు కట్టొచ్చు, ఇక్కడ మూసీ అభివృద్ధి ఎందుకు జరగకూడదు?" అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ ఎంపీ కిషన్‌రెడ్డి నగర అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు రాకుండా చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. "మెట్రో విస్తరణ, గోదావరి నీరు, మూసీ శుద్ధీకరణకు అడ్డుగోడలు వేసినవారు వారే" అని అన్నారు.

**కాళేశ్వరం పై సీబీఐ ఎందుకు నిశ్శబ్దం?**

"కాళేశ్వరం అవినీతి కేసులో సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది? కిషన్‌రెడ్డి నిజంగా ధైర్యవంతుడు అయితే

(మిగతా 2వ పేజీలో)



## వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాదీ

గజాలా హష్మీది న్యూమలక్‌పేటలోని షోయబ్ లైబ్రరీ ఏరియా

తొలిసారి ముస్లిం మహిళ రాజ్యాంగ పదవిలోకి రావడం హర్షణీయం

గజాలా గెలుపు హైదరాబాదీలందరికీ గర్వకారణం: సోదరి రసియా హష్మీ

హైదరాబాద్: అమెరికా రాజకీయాల్లో మన హైదరాబాదీ మెరిశారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా న్యూ మలక్‌పేటవాసి గజాలా హష్మీ గెలుపొంది చరిత్ర సృష్టించారు. తొలిసారి ముస్లిం మహిళ అమెరికాలో రాజ్యాంగ పదవిలోకి రావడం ద్వారా సరికొత్త రికార్డు నమోదు చేశారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన తొలి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్‌గా ఆమె ఇప్పటికీ కీర్తి సాధించారు. గజాలా విజయం ఆమె కుటుంబ సభ్యులను ఆనందంలో ముంచెత్తింది. చిన్నప్పటి నుంచే చురుగ్గా ఉండే గజాలా.. సామాజిక రంగంలోనూ పేరొందారని ఆమె సోదరి డాక్టర్ రసియా హష్మీ 'సాక్షి'కి చెప్పారు. తమ కుటుంబ ప్రతిష్టతోపాటు హైదరాబాద్ విశిష్టతను కూడా తన సోదరి నిలబెట్టారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఐదేళ్ల క్రితం హైదరాబాద్‌లో పర్యటించారని, చారిత్రక ప్రదేశాలను సందర్శించారని గుర్తు చేసుకున్నారు. జియా హష్మీ-తన్వీర్ హష్మీ దంపతులకు గజాలా జూలై 5, 1964లో జన్మించారు. తన బాల్యాన్ని మలక్‌పేటలోని అమ్మమ్మ ఇంట్లో గడిపారు. నాలుగేళ్ల వయసులో తన తల్లి, సోదరుడితో కలిసి

(మిగతా 2వ పేజీలో)

## జగద్గిరిగుట్టలో నడిరోడ్డుపై ఉలికిపాటు



బస్టాండ్ వద్ద కత్తిపోట్లు.. రక్తమోడిన రోడ్డుపై గందరగోళం

ఆర్థిక వివాదమే ఘర్షణకు దారితీసినట్లు అనుమానం

రోషన్‌పై దాడి చేసిన రౌడీషీటర్ బాల్ రెడ్డి, సహచరుడు పరారీ

ఆసుపత్రిలో తీవ్రంగా గాయపడిన యువకుడు



## చెరువుల మధ్యలో పట్టాలు జారీ చేస్తున్నారా?: హైకోర్టు

భూముల పరిశీలన లేకుండా రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేస్తున్నారని న్యాయస్థానం విమర్శ




# వెలుగే కాంగ్రెస్ గుర్తు : భట్టి విక్రమార్క

### పరిగి వద్ద ఆధునిక విద్యుత్ సదుపాయానికి శ్రీకారం

"దశాబ్ద కాలపు పాలన రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టింది"

రైతులకు ఉచిత కరెంట్ అందించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజలకు నష్టం మాత్రమే తెచ్చిందని విమర్శ

రెండు వేల ఎనిమిది వందల కోట్లు ఉచిత విద్యుత్ కోసం వెచ్చించామన్నారు

"రేవంత్ ప్రభుత్వం తెలంగాణను ముందంజలో నిలబెడుతుంది" అని నమ్మకం

వికారాబాద్: ప్రజలకు వెలుగు అందించేది కాంగ్రెస్, అభివృద్ధిని అడ్డుకునేది బీఆర్ఎస్," అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. వికారాబాద్ జిల్లా పరిగి సమీప నజీరాబాద్ తండాలో 220-కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించి, 400-కేవీ మరియు 33-కేవీ కేంద్రాలకు పునాదులు వేశారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలన రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసింది. అన్ని రంగాలు దెబ్బతిన్నాయి. లక్ష కోట్ల రూపాయల కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఒక్కరికి ప్రయోజనం లేదు. అది ప్రజా డబ్బు వృథా చేసిన ఉదాహరణ," అని ఆయన విమర్శించారు. "దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి చరిత్ర సృష్టించారు. అది కాంగ్రెస్ విలువల సాక్ష్యం," అని ఆయన చెప్పారు. "ఇప్పుడు 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తోంది ప్రభుత్వం. ఈ పథకానికి ఇప్పటివరకు 2,830 కోట్లు వెచ్చించాం," అని వివరించారు. "మూడు ఎకరాల భూమి, బంగారు తెలంగాణ అని ప్రజలతో ఆటలు ఆడిన బీఆర్ఎస్

(మిగతా 2వ పేజీలో)

## ప్రపంచ కప్ టైటిల్ సాధించిన భారత మహిళా జట్టుతో మోదీ భేటీ

"మూడుసార్లు ఓడినా తలవంచలేదు.. మీ పునరాగమనం ప్రేరణదాయకం" అని ప్రశంస

'నమో' పేరుతో ప్రత్యేక జెర్సీని సంతకాలతో అందజేసిన ఆటగాళ్లు

దేశానికి 'ఫిట్ ఇండియా' సందేశం చాటాలని ప్రధాని పిలుపు

48 ఏళ్ల నిరీక్షణ ముగించి చరిత్ర సృష్టించిన హర్మన్ సేన

మోదీతో సమావేశంలో 2017 ఫైనల్ జ్ఞాపకాలు పంచుకున్న స్మృతి, హర్మన్






## ప్రతి ఎనిమిది మందిలో ఒకరు నకిలీ ఓటరు : రాహుల్

హర్యానా ఎన్నికల్లో భారీ ఓటు దందా ఉందని రాహుల్ ఆరోపణ

"కాంగ్రెస్ గెలుపును బీజేపీ విజయంగా మలిచారు" అని తీవ్ర వ్యాఖ్య

'హెచ్ ఫైల్స్'తో నకిలీ ఓటర్ల ఆధారాలు ప్రజల ముందుంచిన రాహుల్

న్యూఢిల్లీ, నవంబర్ 5: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో విస్తృత స్థాయిలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బుధవారం ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. "హెచ్ ఫైల్స్" పేరిట

(మిగతా 2వ పేజీలో)

# చెత్త ఎవరిది - సత్తా ఎవరిది?

కనీసం గుంతలు అయినా పూడ్చారా?" అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నగరంలో లక్ష డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించిందని గుర్తుచేశారు. "కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత ఒక్క ఇల్లు అయినా కట్టిందా? కాకపోతే చర్చకు రండి" అని కేటీఆర్ సవాల్ విసిరారు.

**"కరెంట్ ఇచ్చాం, మీరు బల్బ్ బిగించారా?"**

విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్‌ను కేటీఆర్ ధ్వజమెత్తారు. "మేము 24 గంటల కరెంట్ ఇచ్చాం. ఈ రెండు సంవత్సరాల్లో ఒక ఎల్ఈడీ బల్బ్ అయినా మీరు బిగించారా?" అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో 16 వేల నర్సరీలు ఏర్పాటు చేశామని, పచ్చదనాన్ని విస్తరించామని చెప్పారు. "ఇప్పుడు ఒక్క నర్సరీ కూడా లేదు, చెట్లు నరుకుతున్నారు. ఇది మీ పర్యావరణ బాధ్యతా?" అని నిలదీశారు.

**"నేరాల పెరుగుదల - ప్రభుత్వ వైఫల్యం"**

ప్రస్తుత పాలనలో హత్యలు, దోపిడీలు, డ్రగ్స్ కేసులు పెరిగాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "సీసీ కెమెరాల తో మేము నగర భద్రతను పెంచాం. ఇప్పుడు క్రైమ్‌రేట్ ఆకాశాన్నంటింది. హోం శాఖ మీ చేతిలో ఉంది కదా ఎ సమాధానం ఏమిటి?" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, రేవంత్‌రెడ్డి మధ్య 'ఫెవికాల్ బంధం' ఉందని ఆరోపిస్తూ, తెలంగాణలో కాంగ్రెస్%-%బీజేపీ కలసి పాలన నడిపిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనపై ఉన్న ఆరోపణల విషయంలో దమ్ముంటే ప్రభుత్వం అరెస్టు చేయాలని సవాల్ విసిరారు. "నేను లైడిటెక్టర్ టెస్ట్‌కు



సిద్ధం. రేవంత్‌రెడ్డి కూడా సిద్ధమా?" అని ప్రశ్నించారు. ప్రజలకు పిలుపునిస్తూ ఎ "ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి" అని కోరారు.

# చెరువుల మధ్యలో పట్టాలు జారీ చేస్తున్నారా?: హైకోర్టు

## భూముల పరిశీలన లేకుండా రెవెన్యూ అధికారులు పట్టాలు జారీ చేస్తున్నారని న్యాయస్థానం విమర్శ

హైదరాబాద్: చెరువుల రక్షణలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం మరోసారి హైకోర్టు దృష్టికి వచ్చింది. వాస్తవ స్థితి తెలుసుకోకుండా పట్టాలు జారీ చేస్తున్న రెవెన్యూ అధికారుల తీరు పట్ల హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎఫ్‌టీఎల్ పరిధిలోని భూములకు కూడా పట్టాలు ఇవ్వడం ద్వారా అధికారులు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారని వ్యాఖ్యానించింది. న్యాయమూర్తి జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. "ఒక చెరువులో 37 ఎకరాలు ఉంటే, అందులో 27 ఎకరాలను ఎవరికైనా పట్టా ఇచ్చే ధైర్యం ఎలా వచ్చింది?" అని ప్రశ్నించింది. "ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తే, ఈ దేశం మెరుగుపడాలంటే రెవెన్యూ శాఖనే రద్దు చేయాలి" అని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని అడవిమల్లెల గ్రామ రైతులు బోనం సంజీవరెడ్డి సహా ఎనిమిది మంది తమ భూములను మిషన్ కాకతీయలో చేర్చడాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ భూములు తమ పట్టాల కింద ఉన్నాయని, వాటిని చెరువుగా చూపించి నీటిపారుదల శాఖ ఏకపక్షంగా జోక్యం చేసుకుందని వారు వాదించారు.

**న్యాయస్థానం ప్రశ్నలు**

వారికి నోటీసులు ఇవ్వకుండానే అధికారాలు నిర్ణయాలు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించగా, న్యాయమూర్తి కూడా అదే విషయంపై ప్రభుత్వ ప్రతినిధులను ప్రశ్నించారు. "చెరువు నీటిమట్టం పెరిగితే పక్కనున్న భూములు మునిగిపోతాయా లేదా అనే అంశం మీకు తెలుసా? ప్రైవేట్ భూములపై ఎలా నిర్ణయాలు తీసుకుంటున్నారు?" అని ప్రశ్నించారు.

**ఏజీపీ సమాధానం**

ప్రభుత్వ న్యాయవాది కొత్త ప్రాజెక్టులు తీసుకున్నప్పుడు మాత్రమే భూములు



సేకరిస్తామన్నారు. కానీ, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నా పరిహారం ఇచ్చే అవకాశం లేదన్నారు. దీనిపై కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

**తీవ్ర వ్యాఖ్యలు**

"ఎఫ్‌టీఎల్ భూములను అధికారులే చెరువుల పరిధిగా చెబుతున్నారు. అదే భూములకు పాస్‌బుక్కులు ఇవ్వడం అంటే ఇది ఏ న్యాయం?" అని న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఖమ్మం కేసులో 29 సర్వే నంబర్ పూర్తిగా చెరువులో ఉంది, అయినా దాన్ని మెట్టభూమిగా చూపారు. అధికారుల తప్పిదం వల్ల ప్రజలే మూల్యం చెల్లిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఖమ్మం కలెక్టర్ ఒక వారంలో కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. "ఈ ఆదేశాలను పాటించకుంటే, తదుపరి విచారణలో చర్యలు తప్పవు" అని స్పష్టం చేసింది.

# ప్రపంచ కప్ టైటిల్ సాధించిన భారత మహిళా జట్టుతో మోదీ భేటీ

**"మూడుసార్లు ఓడినా తలవంచలేదు.. మీ పునరాగమనం ప్రేరణదాయకం" అని ప్రశంస**

**'నమో' పేరుతో ప్రత్యేక జెర్సీని సంతకాలతో అందజేసిన ఆటగాళ్లు**

**దేశానికి 'ఫిట్ ఇండియా' సందేశం చాటాలని ప్రధాని పిలుపు**

**48 ఏళ్ల నిరీక్షణ ముగించి చరిత్ర సృష్టించిన హర్మన్ సేన**

**మోదీతో సమావేశంలో 2017 ఫైనల్ జ్ఞాపకాలు పంచుకున్న స్మృతి, హర్మన్**



న్యూఢిల్లీ, నవంబర్ 5: ప్రపంచకప్ విజేతలుగా చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చారు. నవి ముంబై వేదికగా జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో గెలిచి ఐసీసీ మహిళల వన్డే ట్రోఫీని సాధించిన తర్వాత, జట్టు బుధవారం ఢిల్లీలోని 7 లోక్‌కళ్యాణ్ మార్గ్‌లో మోదీని కలిసింది.

**ప్రధాని నివాసంలో సత్కారం**

కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, కోచ్, మరియు జట్టు సభ్యులు ట్రోఫీతో కలిసి ఫోటోలకు నిలిచారు. అనంతరం ప్రధానితో సుమారు గంటసేపు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జట్టు తరఫున ఆటగాళ్లు తమ సంతకాలతో కూడిన NaMo ప్రత్యేక జెర్సీని కానుకగా ఇచ్చారు. మూడుసార్లు వరుసగా ఓటమి ఎదురైనా, ఆ తర్వాత గెలుపు దిశగా పుంజుకున్న ధైర్యాన్ని ప్రధాని ప్రశంసించారు. "అదే అసలైన క్రీడాస్ఫూర్తి. ఒత్తిడిని జయించి భారత జట్టుగా నిలబడ్డారు. మీరు దేశానికి గర్వకారణం," అని అన్నారు. ఆటగాళ్లతో మాట్లాడుతూ, "ప్రతి పాఠశాల, ప్రతి యువకుడు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలి. మీరు ఆ మార్గంలో రోల్ మోడల్‌గా ఉండాలి," అని మోదీ సూచించారు. ఆరోగ్యకర జీవనశైలిపై ప్రచారం చేయమని, పిల్లలకు శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరించమని ఆయన కోరారు.

**జట్టు జ్ఞాపకాలు పంచుకుంది**

భేటీ సందర్భంగా హర్మన్‌ప్రీత్ 2017లో ఇంగ్లండ్ చేతిలో జరిగిన ఫైనల్ ఓటమిని గుర్తుచేసుకున్నారు. స్మృతి మంధాన మాట్లాడుతూ, "ఆ సమయంలో మీరు మాకు చెప్పిన ప్రోత్సాహ వాక్యాలు ఈ విజయంలో మాకు బలం ఇచ్చాయి," అని తెలిపారు. భారత మహిళా జట్టు ఐసీసీ వన్డే ట్రోఫీని గెలవడం 1977 తర్వాత మొదటిసారి. ఈ విజయంతో మహిళా క్రికెట్‌కు కొత్త దిశ లభించిందని మోదీ పేర్కొన్నారు. "మీ గెలుపు కేవలం క్రీడా విజయం కాదు ఎ భారత మహిళా శక్తి ప్రతీక," అని ఆయన అభినందించారు.

# కృష్ణా, గోదావరి ప్రాజెక్టులకు ఈ ఏడాది రికార్డు స్థాయిలో ప్రవాహాలు

**శ్రీశైలం, జూరాల, సింగూరు, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు చరిత్రలోనే అత్యధిక ఇన్‌ఫ్లోలు**

**ఎగువన ఆల్మట్టి, శ్రీశైలం కట్టినా సాగర్‌కు నాలుగో అత్యధిక వరద ప్రవాహం**

**రికార్డు స్థాయిలో సముద్రంలో కలిసిన 1,628 టీఎంసీల కృష్ణా జలాలు**

హైదరాబాద్: పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో కృష్ణా, గోదావరి బేసిన్ల పరిధిలో రాష్ట్రంలో ఉన్న జలాశయాలకు ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరద ప్రవాహం వచ్చింది. కృష్ణా పరీవాహక పరిధిలోని శ్రీశైలం, పులిచింతల జలాశయాలతోపాటు గోదావరి పరీవాహక పరిధిలోని సింగూరు, ఎల్లంపల్లి ప్రాజెక్టుల చరిత్రలోనే అత్యధిక వరద ఈ ఏడాదే వచ్చింది. నాగార్జునసాగర్, నిజాంసాగర్, మిడ్‌మానేరు, లోయర్ మానేరు, కడెం వంటి ఇతర ప్రాజెక్టులకు సైతం రికార్డు స్థాయి వరదలొచ్చాయి. సాగునీటి రంగ పరిభాషలో జూన్ 1 నుంచి వచ్చే ఏడాది మే 31 మధ్య కాలాన్ని నీటి సంవత్సరంగా పరిగణిస్తారు. 2015%-%16లో కృష్ణా, గోదావరి పరీవాహకంలోని జలాశయాలకు చరిత్రలోనే అత్యల్ప వరదలు రాగా, సరిగ్గా దశాబ్దం తర్వాత ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరదలు రావడం గమనార్హం.

ప్రస్తుత నీటి సంవత్సరం (2024%-%25)లో ఇప్పటి వర కు శ్రీశైలం జలాశయానికి 2,278.47 టీఎంసీల భారీ వరద వచ్చింది. ఈ ప్రాజెక్టుకు అత్యధికంగా 1994%-% 95లో 2,039.23 టీఎంసీల వరద ప్రవాహం రాగా, ఆ తర్వాత 2022%-%23లో దానికంటే స్వల్ప అత్యధికతో 2,039.87 టీఎంసీల ప్రవాహం వచ్చింది. శ్రీశై లం జలాశయం నిర్మాణం



1960లో ప్రారంభించగా 1980 జూలై 26న నిర్మాణం పూర్తయ్యింది. 1984%-%85 నుంచి జలాశయంలో పూర్తిస్థాయి నిల్వలను కొనసాగిస్తున్నట్టు గణాంకాలు పేర్కొంటున్నాయి.

### సవాళ్లు విసరడమే.. వాటినుంచి తప్పించుకోవడమే

# కేటీఆర్ స్వభావం: సీఎం రేవంత్

మోదీ, అమిత్‌షాలతో మాట్లాడి కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించే ప్రయత్నం చేయాలి" అని సీఎం సవాలు విసిరారు.

**జూబ్లీహిల్స్‌లో సవాల్**

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను కనీసం 30 వేల ఓట్ల తేడాతో గెలిపిస్తామని హామీ ఇచ్చిన రేవంత్, "కిషన్‌రెడ్డికి ధైర్యం ఉంటే డిపాజిట్ కాపాడుకుంటాడో చూద్దాం" అన్నారు. బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని, కేసీఆర్-మోదీ ఒకటే అని ఎద్దేవా చేశారు.

**ముస్లింలకు కాంగ్రెస్ విశ్వాసపాత్రం**

"కాంగ్రెస్ అంటే ముస్లింలకు నమ్మకం, ముస్లింలంటే కాంగ్రెస్‌కే గౌరవం" అని రేవంత్ పేర్కొన్నారు. కొడంగల్‌లో వరుసగా మూడు విజయాల్లో మైనార్టీల మద్దతు కీలకమని తెలిపారు. "అజహరుద్దీన్‌కు మంత్రి హోదా ఇవ్వడంలో కిషన్‌రెడ్డికి ఏ ఇబ్బంది?" అని ప్రశ్నించారు. ప్రచారంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజహరుద్దీన్, కొండా సురేఖ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్‌గా హైదరాబాదీ

అమెరికాలోని జార్జియాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి అంతర్జాతీయ వ్యవహారాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసి, ఓ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. గజాలా జార్జియా సదరన్ విశ్వవిద్యాలయం నుంచి బీఏ ఆనర్స్ పూర్తి చేసి, అట్లాంటాలోని ఎమరీ విశ్వవిద్యాలయం నుంచి సాహిత్యంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. గజాలా వివాహం హైదరాబాద్‌కు చెందిన అమెరికాలోనే నివసించే అజహర్ రఫీక్‌తో జరిగింది. వీరికి ఇద్దరు అమ్మాయిలు. అజహర్ ప్రస్తుతం నాసాలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. 1991లో రిచ్‌మండ్ ప్రాంతానికి వెళ్లారు. రేనాల్డ్స్ కమ్యూనిటీ కళాశాలలో 30 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేసి.. వేలాది మంది విద్యార్థులకు గజాలా మార్గదర్శకత్వం వహించారు. విద్యారంగంలో చేసిన సేవలు ఆమె రాజకీయ ప్రవేశానికి పటిష్టమైన పునాదిగా నిలిచాయి. ప్రొఫెసర్‌గా సుదీర్ఘ అనుభవం తర్వాత.. గజాలా 2019లో తొలిసారిగా అమెరికా ఎన్నికల్లో గెలుపొందారు.

**గజాలాకు సీఎం అభినందనలు**

వర్జీనియా రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఎన్నికైన డెమోక్రటిక్ పార్టీ నేత గజాలా హష్మీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జన్మించిన గజాలా ఆ తర్వాత కాలంలో అమెరికాలో స్థిరపడి ఈ ఘనత సాధించారని కొనియాడారు.

# ప్రతి ఎనిమిది మందిలో ఒకరు నకిలీ ఓటరు : రాహుల్

ఓ సెట్ డాక్యుమెంట్లను విడుదల చేస్తూ, 25 లక్షలకుపైగా ఓట్లు దొంగిలించబడ్డాయని పేర్కొన్నారు. "ఈ ఫైల్స్‌లో హర్యానా ఓటర్ల జాబితాలోని ప్రతి తారుమారుకు రుజువులు ఉన్నాయి. మేము సేకరించిన డేటా ప్రకారం 5.21 లక్షల నకిలీ ఓటర్లు, 93,000 చెల్లని నమోదు పేర్లు, 19 లక్షల బల్క్ ఓట్లు ఉన్నాయి," అని రాహుల్ తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "హర్యానాలో కాంగ్రెస్ స్పష్టమైన విజయం సాధించింది. కానీ దాన్ని ప్లాన్ చేసిన మోసంతో ఓటమిగా మార్చారు. ఇది ఒక రాష్ట్రం వరకే కాదు ఎ జాతీయ స్థాయిలో కూడా ఇలాంటి జోక్యం జరుగుతోందనే అనుమానం మాకు ఉంది," అని అన్నారు. తాను చూపిన స్లైడ్లలో అసలు ఓటర్లతో పోల్చిన నకిలీ పేర్లు, డూప్లికేట్ ఐడీలు వివరించారు. "ప్రతి ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు నకిలీగా ఉన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాద సంకేతం," అని ఆయన అన్నారు. ఓటు చోరీ కోసం అంతర్జాతీయ సాంకేతికతను వాడారని రాహుల్ ఆరోపించారు. "బ్రెజిల్‌లో ఉపయోగించిన మోస పద్ధతులను ఇక్కడ కాపీ చేశారు. సాఫ్ట్‌వేర్, డేటాబేస్‌లను వక్రీకరించి ఎన్నికల ఫలితాలను తారుమారు చేశారు," అని వెల్లడించారు. "ప్రతీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ ఆధిక్యాన్ని చూపించింది. కానీ చివరి ఫలితాలు పూర్తిగా వ్యతిరేకంగా వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్లలో కూడా వ్యత్యాసాలు బయటపడ్డాయి ఎ హర్యానా చరిత్రలో ఇది మొదటిసారి," అని ఆయన పేర్కొన్నారు.

**ఎన్నికల సంఘం స్పందన**

రాహుల్ ఆరోపణలను ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు. రాష్ట్ర ఓటర్ల జాబితాపై ఎటువంటి అధికారిక అభ్యంతరాలు... రాలేదని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకమని వారు ప్రకటించారు.

# వెలుగే కాంగ్రెస్ గుర్తు : భట్టి విక్రమార్క

ఏ హామీ కూడా నెరవేర్చలేదు. కేసీఆర్ పాలనలో ఇల్లు దక్కిన కుటుంబం ఒక్కటీ లేదు," అని భట్టి విమర్శించారు. "కాంగ్రెస్ అధికారం వచ్చిన తర్వాత 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణను దేశంలోనే అగ్ర స్థానంలో నిలబెట్టాలనే సంకల్పంతో పనిచేస్తోంది," అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, లాల్‌కృష్ణ మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.



# హైదరాబాద్: జగద్గిరిగుట్టలో నడిరోడ్డుపై ఉలికిపాటు

### బస్టాండ్ వద్ద కత్తిపోట్లు.. రక్తమోడిన రోడ్డుపై గందరగోళం

హైదరాబాద్, నవంబర్ 5: జగద్గిరిగుట్ట ప్రాంతంలో బుధవారం సాయంత్రం ఘోర సంఘటన చోటుచేసుకుంది. స్థానిక బస్టాండ్ వద్ద యువకుడు రోషన్‌పై కత్తిపోట్లు జరగడంతో అక్కడ ఒక్కసారిగా కలకలం చెలరేగింది. ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు, రౌడీషీటర్ బాల్ రెడ్డి, అతని సహచరుడు రోషన్‌పై ఆకస్మికంగా దాడి చేసినట్లు తెలిసింది. మొదటి సమాచారం ప్రకారం, దాడి వెనుక డబ్బు లావాదేవీ వివాదం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రోషన్ తీవ్రమైన గాయాలతో కుప్పకూలగా, స్థానికులు వెంటనే అతన్ని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు రోషన్ పరిస్థితి గంభీరంగా ఉందని తెలిపారు. శరీరంపై బలమైన కత్తిపోట్లు ఉన్నాయని, అత్యవసర చికిత్స కొనసాగుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. సంఘటన సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. ప్రాథమిక వివరాల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడి అనంతరం పరారైన బాల్ రెడ్డి, అతని సహచరుడి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు ప్రారంభించాయి. సమీపంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, దాడి కారణాలు, ప్రణాళికపై పోలీసులు క్లూస్ వెతుకుతున్నారు.

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం







- రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి
- గుర్తుతెలియని, అపరిచితుల వ్యక్తులు యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 06 సిద్దిపేట్ టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్**

బెజ్జంకి మండలం జెడ్పి హెచ్ఎస్ రేగులపల్లి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన - బెజ్జంకి ఎస్ ఐ సౌజన్య , సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే పత్తి కొనుగోలు చేపట్టాలి.

- కపాస్ కిసాన్ యాప్ ను రద్దుచేసి రైతాంగానికి న్యాయం చేయాలి.

**మేకార్తి దినపత్రిక నవంబర్06 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్ల అన్నమ్మ.**




పత్తి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా సీసీఐ కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ,ఏఐకేఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం చేర్యాల మండల కేంద్రంలోని పలు సీసీఐ కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా పత్తి పంట దెబ్బతినడంతో రైతాంగానికి తీవ్ర నష్టంతో ఆందోళన చెందుతున్న క్రమంలో లక్షల్లో పెట్టుబడులు పెట్టి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే కేంద్రం రైతులను ఇబ్బందులకు గురి చేసే నిబంధనలు తీసుకురావడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ యాప్ ద్వారా రైతులు స్మార్ట్ ఫోన్ లో ఒకరోజు ముందు స్లాట్ బుక్ చేసుకోవాలని, గతంలో ఎకరానికి 12 క్వింటాళ్లు కొనుగోలు చేసిన సిసిఐ, ఈసారి 7 క్వింటాళ్లకు కుదించడం సబాబు కాదన్నారు. పత్తికి తేమ శాతం 12 నుంచి 20శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే ఆంక్షలు పెట్టి మరోసారి నడ్డి విరిచే విధంగా రైతన్నకి వ్యతిరేకంగా తీసుకొచ్చిన ఈ కపాస్ యాప్ ను ఎత్తివేసి నేరుగా పాత పద్ధతిలోనే పత్తిని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పత్తి రైతులను ఏకం చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, నంగి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

- జిల్లాలో 70 శాతం మార్క్ ఔట్ పూర్తి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- తంగళ్ళపల్లి మండల పరిధిలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 06 తంగళ్ళపల్లి,**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ నిర్మించిన మోడల్ హౌస్, మండేపల్లి, చింతలపల్లి, రాళ్లపేటలో మొత్తం 11 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాగా గృహ ప్రవేశాలు గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, కే కే మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా లబ్దిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు.



అందుబాటులోకి తీసుకురావాలి తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న తహసీల్ కార్యాలయ భవనాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే రాళ్ళపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక సదుపాయాల తీరుపై ఆమె ఆరా తీశారు.కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగ్, హౌసింగ్ పీడీ శంకర్, మండల ప్రత్యేక అధికారి, డీపీఓ శర్ఫుద్దీన్, తహసిల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు

- మద్దతుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**మేకార్తి దినపత్రిక నవంబర్ 06 హైదరాబాద్**

:జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# 50 కేజీల బియ్యం అందజేసిన పచ్చిమడ్ల సిద్ధి రాములు గౌడ్



**మేకార్తి దినపత్రిక నవంబర్ 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్ల అన్నమ్మ.**

చేర్యాల పట్టణం పెద్దమ్మ గడ్డ కు చెందిన సన్మాల అనిల్ కుమార్ ఆరోగ్యం బాగాలేక మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని బి ఆర్ఎస్ రెండవవాడు ఇంచార్జ్ పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వట్టి శ్రీనివాస్ ,సన్మాల ప్రేమ్ కుమార్ ,ములుగు ప్రభాకర్, బి. వరుణ్, పుట్ట తిరుమలేష్, విజయ్, తదితరులు ఉన్నారు.

# వైభవంగా కార్తీక దీపోత్సవం

## లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 06 వేములవాడ**



కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కార్తీక దీపోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ భీమేశ్వర ఆలయం, భీమేశ్వర సదన్ లో సామూహిక లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ అమ్మాయి పెళ్లికి అండగా నిలిచిన ముస్తాబాద్ పోచమ్మ యూత్



**మేకార్తి దినపత్రిక నవంబర్ 06 ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని గోపాలపల్లి గ్రామానికి చెందిన చింతల శ్వేత అనే అమ్మాయి వివాహానికి అండగా నిలిచిన పోచమ్మ యూత్ సభ్యులు. ఎదునూరి భానుచందర్ సహకారంతో వారి వంతుగా ఒక పట్టు చీర మరియు దావీరెడ్డి రాజిరెడ్డి సహకారంతో వారి వంతుగా 50 కిలోల బియ్యం పోచమ్మ యూత్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందచేయడం జరిగింది. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ అమ్మాయి వివాహానికి అండగా ఉండాలని మా పోచమ్మ యూత్ తరపున కోరుకుంటున్నాము

# ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు మద్దతుగా తెలిపిన గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామీద్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 06 రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శీనన్నతో గంభీరావుపేట మండల అధ్యక్షుడు హమీద్ ఇంటింటా ప్రచారం నవీన్ యాదవ్ కు మద్దతుగా ఓటర్లకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# జగిత్యాల జిల్లాలో అరుదైన ఘటన

**మేకార్తి దినపత్రిక నవంబర్ 06 జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో అరుదైన ఘటన జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లింగంపేట్ గ్రామానికి చెందిన ఒక మహిళ కోరుట్లలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది. వీరిలో ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగబిడ్డ ఉన్నారు. తల్లీపిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# హామీలు అమలు చేయడం లేదు.

**- టి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు.**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోళ్లమ్మ.**

హామీలు అమలు చేయక చతికిల పడ్డ కాంగ్రెస్ మార్పు పేరిట తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు అన్నారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని అక్కడ ప్రజలు అధికార కాంగ్రెస్ను ఆదరించడం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసిన టిఆర్ఎస్ విజయం ఖాయం అన్నారు. కేసీఆర్ కేటీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష అభ్యంతరకరమని అన్ని వర్గాల ప్రజలు సీఎం మాట్లాడుతున్న తీరును చూసి ముక్కున వేలేసుకుంటున్నట్లు తెలిపారు ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తే గానుగుపాడు నాయకులపై పోలీసులు కేసులు పెట్టడం సరికాదన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గానుగపాడు ప్రజలకు అండగా నిలబడ్డారని ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యే పళ్ళ లక్ష్యమన్నారు రానున్న రోజుల్లో మరిన్ని ఆందోళన కార్యక్రమాలను ప్రజా సమస్యల పరిష్కారం కోసం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపడుతుందన్నారు. ఆయనతో గర్నపెల్లి చంద్రం షేక్ సుభాని నరేష్ గౌడ్ సాయిలు గణేష్ హామీన్ పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి సత్యనారాయణను సన్మానం చేసిన బిజెపి నాయకులు



**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**

గంభీరావుపేట మండల ఆర్.ఎం.పి పి ఎం పి డాక్టర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున డాక్టర్ సత్యనారాయణ సార్ కి భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు పత్తి స్వామి నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ నర్సింలు ఎల్లం రాజేష్ స్వామి రమేష్ దేవేందర్ నాయక్ రాజు నవీన్ సతీష్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

# 78 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయమే..

**ఇక బీసీలకు న్యాయం జరగాలి.**
**లేకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాటం తప్పదు..**
**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**



**మేకార్తి, దినపత్రిక నవంబర్ 06:**

భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడిన నాటి నుండి బీసీలను పాలకులు అణచివేస్తున్నారని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఫైర్ అయ్యారు.78 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయమే జరుగుతుందని ఇక ఊరుకునే ప్రసక్తి లేదని న్యాయం జరగాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెండు ప్రభుత్వాల పైన పోరాటం తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై గురువారం సైనిక్పురి ఎక్స్ రోడ్ లో బీసీ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి కుందారం గణేష్ చారి హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై అన్ని పార్టీలు మాట్లాడుతున్న లోపల మాత్రం కప్పదాట్లు ఉన్నాయని విమర్శించారు. రిజర్వేషన్ల పై మాట తప్పుతున్న అన్ని పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్న ముందడుగు పడడం లేదని, ఇతర పార్టీలు ముందు ఒకటి వెనుక ఒకటి అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.ఈ అంశంపై రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేయకుండా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రధాని మోడీ దగ్గరికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీని నిలదీసి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో పెట్టి బీసీ రిజర్వేషన్లు హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, మారోజు సోమాచారి, తాటికొండ శ్రీరాములు, బాచుపల్లి రమేష్ చారి, దయాకర్, కొండల్ ముదిరాజ్, శ్రీకాంత్, సుధాకర్, తాటికొండ శ్రీనివాస్, నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి బాబాసాహెబ్ మాటలు వినండి.

**మేకార్తి దినపత్రిక నవంబర్06**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

రాజకీయాలు కేవలం అధికారం కోసమే కాదు " సమానత్వం కోసం " అని స్పష్టంగా చెప్పారు.సమానత్వం అంటే 1. ఆర్థిక సమానత్వం,,అంటే పేదరికాన్ని రూపుమాపి అందరికి సంపదను సమానంగా పంచడం.2. సామాజిక సమానత్వం అంటే అంటరానితనం రూపుమాపి అందరూ ఒక్కటిగా సమాజం లో గౌరవించబడడం.3.రాజకీయ సమానత్వం అంటే అధికారం లో అందరూ సమాన వాటా ల తో పరిపాలనలో అందరూ భాగస్వాములై, విద్యా, ఉద్యోగాలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించి, అందరికీ ఉచితంగా ఒకే రకమైన వైద్యం అందించి, సమ సమానత్వాన్ని చాటు కోవడం.అంటే మనం అందరం రాజకీయం చెయ్యాలి.కానీ 78 ఏళ్లుగా కొందరు, కొన్ని వర్గాలు మాత్రమే రాజకీయం చేస్తూ పేదరికాన్ని పెంచి పోషిస్తూ కులాల పేరిట మారణ కాండలు చేస్తూ మతాన్ని రెచ్చగొట్టి సమానత్వం అనేది కనుచూపు మేరలో లేకుండా చేస్తున్నారు మరీ 1999 నుండిప్రజా స్వామ్య రాజకీయాలు కాస్తా ధన స్వామ్య రాజకీయాలుగా మారి డబ్బున్నోళ్ళే రాజకీయం చెయ్యాలి అధికారం లోకి రావాలి పేదవాళ్లకు బిచ్చమ్ వెయ్యాలి అనే ధోరణి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంది."రాజకీయ చైతన్య యాత్ర " మొదలు పెడుతున్నాం, త్వరలో.రాజకీయం ఎలా చెయ్యాలో పల్లె పల్లెకు తిరిగి నేర్పిస్తూ చైతన్య వంతులను చేస్తూ అధికారం వైపు అడుగులు వేసేలా ప్రజల్ని సమాయాత్తం చేస్తాం.



# రాష్ట్ర బిసి జేఏసీ పిలుపు మేరకు

**సిద్దిపేట జిల్లా బిసి ఎస్సీ ఎస్టి జేఏసీ ఎస్టి జేఏసీ ఆధ్వర్యంలో బిసి లకు విద్య, ఉద్యోగ, రాజకీయా రంగాలలో 42% రిజర్వేషన్ కలిపించాలని డిమాండ్ చేస్తూ మౌన దీక్ష చేయడం జరిగినది**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 06**
**సిద్దిపేట మండల రిపోర్టర్ రంజిత్ కుమార్**

జేఏసీ నాయకులు కంకటి నవీన్ గౌడ్, బత్తుల చంద్రం, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ , నెమలి సుభాష్ గౌడ్, కొత్వాల్ యాద నరేందర్ నాయిబ్రాహ్మణ ,కాముని నగేష్, గట్టు నర్సింలు, ఆకుల ప్రశాంత్, వల్లెపు పవన్,గజాబింకర్ శ్రీనివాస్, గుడిసె ప్రభు,మాచవరం మహేందర్,సతీష్ నాయిబ్రాహ్మణ ఇతర జేఏసీ నాయకులతో కలిసి మాట్లాడుతూ బిసి లకూ 42% రిజర్వేషన్ కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి అని డిమాండ్ చేసారు రేవంత్ రెడ్డి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తా అని అన్నారు కానీ దానికి అనుగుణంగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళాలి అని అన్నారు అలాగే 18 వ తారీకు నాడు రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ సభ్యులకు జరగబోయే పార్లమెంట్ సమావేశాలలో బిసి లకి 42% బిల్లుని పార్లమెంట్ లో ప్రవేశ పెట్టె విదంగా పార్లమెంట్ లో మాట్లాడాలి అని వినతిపత్రం ఇచ్చి వారిని కోరానునట్టు తెలిపారు త్వరలో నె అఖిల పక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ తెలియజేస్తాం అని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో బిసి జేఏసీ నాయకులు కుల సంఘాల నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# సిద్దిపేట లాల్ కమాన్ లైన్ గడ్డలో సదర్ సయ్యటా ఘనంగా, విజయవంతంగా నిర్వహణ

**మేకార్తి దినపత్రిక నవంబర్**
**సిద్దిపేట మండల రిపోర్టర్ రంజిత్ కుమార్**

సిద్దిపేట లాల్ కమాన్ లైన్ గడ్డ ప్రాంతంలో సదర్ సయ్యటా కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా, విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జక్కుల చింటూ యాదవ్ ఆధ్వర్యంలో, వారి తాత జక్కుల బాలమల్లు సహకారంతో జరిగింది.ఈ సందర్భంగా ప్రజాకవి ఎమ్మెల్సీగోరేటి వెంకన్న , సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజానర్సు కల్వకుంట్ల వంశీధర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం, సమాజ ఐక్యత, మత సామరస్య వాతావరణం ఈ సదర్ సయ్యటాకు విశేష ఆకర్షణగా నిలిచింది.స్థానిక కృష్ణ యాదవ సంఘ పెద్దలు, స్థానిక వార్డు కౌన్సిలర్ లు,యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సదర్ సయ్యటా విజయవంతంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.



# 78 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయమే..

**ఇక బీసీలకు న్యాయం జరగాలి. లేకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాటం తప్పదు.. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**



**మేకార్తి, దినపత్రిక నవంబర్ 06:**

భారతదేశానికి స్వాతంత్రం ఏర్పడిన నాటి నుండి బీసీలను పాలకులు అణచివేస్తున్నారని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఫైర్ అయ్యారు.78 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయమే జరుగుతుందని ఇక ఊరుకునే ప్రసక్తి లేదని న్యాయం జరగాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెండు ప్రభుత్వాల పైన పోరాటం తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై గురువారం సైనిక్పురి ఎక్స్ రోడ్ లో బీసీ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి కుందారం గణేష్ చారి హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై అన్ని పార్టీలు మాట్లాడుతున్న లోపల మాత్రం కప్పదాట్లు ఉన్నాయని విమర్శించారు. రిజర్వేషన్ల పై మాట తప్పుతున్న అన్ని పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్న ముందడుగు పడడం లేదని, ఇతర పార్టీలు ముందు ఒకటి వెనుక ఒకటి అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు.ఈ అంశంపై రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేయకుండా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రధాని మోడీ దగ్గరికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీని నిలదీసి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో పెట్టి బీసీ రిజర్వేషన్లు హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, మారోజు సోమాచారి, తాటికొండ శ్రీరాములు, బాచుపల్లి రమేష్ చారి, దయాకర్, కొండల్ ముదిరాజ్, శ్రీకాంత్, సుధాకర్, తాటికొండ శ్రీనివాస్, నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి .పి ఎం పి ను సన్మానం చేసిన బిజెపి నాయకులు

**మేకార్తి, దినపత్రిక నవంబర్ 06:**

గంభీరావుపేట మండల ఆర్.ఎం.పి పి ఎం పి డాక్టర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున డాక్టర్ సత్యనారాయణ సార్ కి భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు పత్తి స్వామి నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ నర్సింలు ఎల్లం రాజేష్ స్వామి రమేష్ దేవేందర్ నాయక్ రాజు నవీన్ సతీష్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

# నవంబర్ 9న జిఎంపిఎస్ 3వ జిల్లా మహాసభ జయప్రదం చేయండి.

- గొల్లకురుమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం.
- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**

నర్సంపేట పట్టనంలో నవంబర్ 9న పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరుగు గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయాలని,తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘంటజిఎంపిఎస్ఊ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు,అనంతరం నిర్వహించిన సమావేశంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని,గొల్లకురు మల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు, ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన



హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగులవల్ల,వివిధ రూపాల్లో చనిపోతున్నారని,చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు,ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు,గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని,ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు,తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు వివరించారు,

# కళ్యాణ లక్ష్మి .షాది ముబారక్ .సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

- నిరుపేదలకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయి
- కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**

:- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పుల్కల్



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి అన్నారు మంగళవారం నాడు పుల్కల్ మండల కార్యాలయం లో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా అట్టి చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే మడమతిప్పని తమ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని త్వరితగతిన అమలు చేసి తీరుతుంది అన్నారు. మండలంలోని 44మంది కి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా రూ,44 లక్షల రూ.5 వేల రూ 104 రూపాయల చెక్కులను అందజేశారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 16 లక్షల 56వేల 500 లా రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా మండలంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 80 శాతం వరకు పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు

# మండల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



ఈ రోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ని బస్టాండ్ ఆవరణలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్బంగా సామాజిక ఉద్యమ కారుడు, %వీ్రూ% రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మండలం అభివృద్ధి చెందడం లేదన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మానకొండూర్ ఎమ్మెల్యే డా"కవ్వంపల్లి సత్యనారాయణ గారు నేటికీ మండల ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు,రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అతి పెద్ద మండలం ఇల్లంతకుంట,కానీ అభివృద్ధి లో శూన్యం,స్వార్ధ రాజకీయ నాయకులకు ప్రజల ఓట్ల మీద ఉన్న శ్రద్ద సమస్యలపై లేకపోవడం సిగ్గు చేటు,ఇల్లంతకుంట నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారులు గుంతలమయం కావడం తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని బస్ లో ప్రయాణం చేయడానికి ప్రజలు భయందోళనకు గురవుతున్నారు,ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యల పరిష్కారానికి కై ఈ నెల 9న మండల కేంద్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది,మండల ప్రజా సమస్యలపై సామాజిక స్పృహ కలిగిన మేధావులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు,యువజన,విద్యార్థి సంఘాల నాయకులు,రౌండ్ టేబుల్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు..

# సిక్కు గురువులు సమాజ హితం ధర్మ రక్షణ,స్థాపన కోసం పనిచేశారు

- గురు గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి కోసం చేసిన సేవలు మరువలేనివి
- ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



సిక్కుల మొదటి గురువు గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి ఒక్కరూ సమాజ హితం, ధర్మ స్థాపన రక్షణ కోసం పనిచేశారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి తెలిపారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు పట్టణంలోని గురుద్వారాను సందర్శించి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ సిక్కు గురువుల బోధనలన్నీ దేశ హితం కోసం కొనసాగాయన్నారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహుదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని తెలిపారు. ముఖ్యంగా పదవ గురువు గురు గోవింద్ సింగ్ బోధనలు ధైర్యం , సమానత్వం , నిస్వార్ధ సేవల కోసం కొనసాగాయని ఆయన కొనియాడారు. గురు ప్రతి గోవింద్ సింగ్ భారతీయ సంస్కృతి , వారసత్వానికి, ధర్మ రక్షణ కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు

# సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలి..భూక్య గోపాల్ నాయక్.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



చెనరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.ఈరోజు ఉప్పర పెల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో 20 లక్షల రూపాయలతో ఎస్సి సబ్ ప్లాన్ క్రింద మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెల్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అవుల రాములు చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు కంది నారాయణ రెడ్డి యువ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి కాసాని బాబు రహిమోద్దీన్ ప్రభాకర్ సారయ్య మోహన్ రెడ్డి సారయ్య కొమ్మాలు కట్టయ్య ఎల్లయ్య స్వామి గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందచేసిన కాంగ్రెస్ నాయకులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



చెన్నారావుపేట మండల పరిధిలోని పాత ముగ్దంపురం గ్రామానికి చెందిన మాదాసి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు.నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలొ మండల కాంగ్రెస్ కార్యదర్శి పోలేపెల్లి బిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరాస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ అలవాల శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రమేష్,శంకేషి రంజిత్, మాదాసి పాల్సన్, మాదాసి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# 14 టిప్పర్లు స్వాధీనం


**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



పటాన్ చెరు మండలం ముత్తంగి వద్ద మంగళవారం ఎంబీఏ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 14 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్లు తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధన ప్రకారమే నడపాలని ఆయన సూచించారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**


టూ వీలర్ మెకానిక్ లో పురుషులకు ఉచిత శిక్షణ

నిరుద్యోగ గ్రామీణ యువతకు టూవీలర్ మెకానిక్ ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వారై ఉండి వయస్సు 19- 40 మధ్య ఉండాలి. సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన వారు అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు బైపాస్ రహదారిలోని కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఝరాసంఘం మండల కాంగ్రెస్ నాయకులు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉజ్వల్ రెడ్డి గారు ఇంచార్జిగా ఉన్న షేక్పేట్ బూత్ నంబర్ 67లో డి సి సి ఉపాధ్యక్షులు ముల్తాడి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో బి ఆర్ స్ ప్రభుత్వం జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి చేసింది ఏమీలేదు ఈ రోజు ఉప ఎన్నికలు రావడంతో ప్రజలపైన కపట ప్రేమ చూపిస్తున్నారు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఝూరసంగం కాంగ్రెస్ యువ నాయకులు అభిలాష్ రెడ్డి, సంగమేశ్వర్ యాదవ్,మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గడప గడప ప్రచారం లో పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ పత్తి మిల్లులను నిలిపివేశారు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మునిపల్లి మండలంలోని ఉన్న సీసీఐ పత్తి కొనుగోలు పై అవలంబిస్తున్న ధోరణిని నిర్వహిస్తూ రాష్ట్ర మిల్లర్స్ పత్తి మిల్లులను నిరవదిక బందుకు పిలుపునిచ్చారు మునిపల్లి రాయికోడ్ మండల రైతులు గమనించగలరు లేక సిసిఐ మరియు మిల్లర్స్ నుండి సమాచారం ఉన్న తెలియజేస్తామని ఏఎంసి రైకోడ్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తెలియజేశారు

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్ తో పాటు, జువ్వాడి. నర్సింగరావు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికల నేపథ్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం పేదల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికై నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటి పర్యావరణం కాపాడదాం వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**మేకార్తి దినపత్రిక నవంబర్ 6**

నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలోని క్రాంతి హైస్కూల్ లో 9వ తరగతి విద్యార్థినీ శృతి పుట్టినరోజు సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య హై స్కూల్ ఆవరణంలో విద్యార్థిని శృతి తో భౌగుణపూల మొక్కను నాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలాధారం కాలుష్యం నివారించాలంటే పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి విజయవంతులు కావాలని భగవంతుని వేడుకుని వన ప్రేమికుడు సమ్మయ్య శృతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు. క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ వన ప్రేమికుడు సమ్మయ్యను అభినందించారు. స్వచ్ఛందంగా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు గాను పాఠశాల గుడి,తదితర ప్రదేశాలలో మొక్కలు నాటడం పై సంతృప్తిని వ్యక్తపరిచారు. వన ప్రేమికుడు నలగొండ సమ్మయ్యను అభినందించడం జరిగింది.

# చెన్నారావుపేటలో ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

మేకార్తి దినపత్రిక నవంబర్ 6

నమస్తే ఇందూర్ నర్సంపేట ఆర్ సి ఇన్చార్జి రిపోర్టర్: కూస సుదర్శన్



చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా, (పాత్రికేయులు) కూస సుదర్శన్ సరిత దంపతులు, దీపాల కాంతుల శివనామస్మరణతో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఏడాది కార్తిక పౌర్ణమి నవంబర్ 5వ తేదీ చాలా విచిష్టమైన రోజు కాబట్టి ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచారాలు పాటించి,365 వొత్తులతో దీపారాధన చేస్తే మంచిదని అన్నారు. ఆ బోళశంకరుడైన ఆ పరమ శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరికీ సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్లో కార్తీకమాసం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

మేకార్తి దినపత్రిక నవంబర్ 6



హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సరస్వతీ మాత పూజతో మొదలై గీత యజ్ఞం తో పూర్తి అయినది ఈ యజ్ఞం లో ప్రధానాచార్యులు పాలరాం శ్రీలత దంపతులు , పోషకులు మెట్టపల్లి కరుణాకర్ దంపతులు చే జరుపడం జరిగినది ఈ కార్యక్రమానికి సిద్దిపేట్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్ పాఠశాల అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్ వారి సతీమణి కార్యదర్శి బబ్బుల రవీందర్ వారి సతీమణి ప్రబంధకారిణీ సభ్యులు మాడిశెట్టి హేమలత ఆచార్యులు మాతాజీలు, పోషకులు హితైషులు మాతలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారని తెలుపుటకు సంతోషితున్నాము

# మొక్కజొన్న పంట ఎకరాకు 25 క్వింటాళ్లు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మేకార్తి దినపత్రిక నవంబర్ 6



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని రైతులు తమ పంటని తేమ లేకుండా ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు సెంటర్లో విక్రయించినట్లయితే ప్రభుత్వం చివరి గింజ వరకు కొంటుందని అదేవిధంగా మొక్కజొన్న పంట ఎకరాకి 25 క్వింటల్లా చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సోదరులు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు బుధవారం మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అంతడుపుల పుష్పలతతో కలిసి ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ధాన్యం కొనుగోలు జరిపినప్పుడు తూకాలు లో కోతలు లేకుండా చూడడమే కాకుండా రైతుల ఖాతల్లోకి డబ్బులు సకాలంలో చేరవేస్తుందని అదేవిధంగా మొక్కజొన్న కొనుగోలు విషయంలో గత ప్రభుత్వం ఎకరాకి 18 క్వింటాళ్లు కొనుగోలు చేస్తే మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తుందని తెలియజేశారు

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొల్లి స్వామి



మేకార్తి దినపత్రిక నవంబర్ 6

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ధర్మారం మండల వాస్తవ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈ. రాజు పాపయ్య ఉమ్మడి వెలగటూర్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్న కుమారస్వామి గొల్లపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముల్కల శ్రీనివాస్ ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన ధర్మకర్త బాల పోచయ్య మాజీ ధర్మకర్త పురుషోత్తం కడారి ధర్మరాజు ఇస్రాజ్ పల్లి సర్పంచ్ చిర్ర గంగయ్య ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బొల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో ముందు ఉందని అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానా 40 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు

- ఈ రోజున హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామం లో తుపాన్ ప్రభావం తో నష్టపోయిన వరి పంట ను పరిశీలించడం జరిగింది.
- పంట నష్ట సర్వేను వేగవంతం చేయాలి మరియు నష్టపరిహారం ఎ కరానికి 40 వేలు చెల్లించాలని కోరుతూ రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..
- పంట నష్టం సర్వేను వేగవంతం చేయాలి..
- పంట నష్ట సర్వేను రోజులు గడిపితే వరి పంట నీటి లో మరింత చెడిపోతుంది
- పంట నష్ట పరిహారం రైతులకు అందించి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలపెట్టుకోవాలి..
- తుపాన్ ప్రభావం తో నష్టపోయిన పంటకు ఎకరానికి 40 వేలు చెల్లించాలి
- బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

మేకార్తి దినపత్రిక నవంబర్ 6

మొథ తుపాన్ ప్రభావం తో గత వారం రోజుల క్రితం భారీ వర్షం కురిసి హుస్నాబాద్ ప్రాంతం లో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి మరో పక్క వరి పంట కోత కోసిన అమ్ముకుందాం అని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల దగ్గర వెళ్ళితే కొనుగోలు కేంద్రా ల్లో అరపోసుకున్న దాన్య అంత అకాల వర్షం తో తడిసి ముద్దలు అయినాది దీనితో రైతులు పెట్టిన బడులుతో ఆర్థికంగా నష్టపోయినా రు రైతులను ఆదుకుంటాం అని ప్రభుత్వం ప్రకటించినాది నష్టపోయిన పంట ను సర్వే నిర్వహించి పరిహారం చెల్లిస్తాము చెప్పినారు దీనితో పంట నష్ట పోయిన రైతులు అంత ఎంతో ఆశతో ఏదిరి చూస్తున్నారు కానీ ఇప్పటి వరకు పంట నష్ట సర్వే ను పూర్తి చేయ లేదు ఇప్పటి కే వరి మరియు పత్తి అంత నీళ్ల లో మునిగి పోయినాది పంట నష్ట సర్వే వేగవంతం లేకపోవడం తో నష్ట పోయిన పంటను అధికారులు చూపించాలిని రైతులు వరి పంటను కోతకోయలేక పోతున్నారు దీనితో వరి



అంత నీళ్ల లోనే ఉండి మురిగి పోయే పరిస్థితి కీ వచ్చింది అందు కోసమే ప్రభుత్వం వెంటనే పంట సర్వే వేగవంతం నిర్వహించి ఎకరానికి 40 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వాన్ని కోరుతుంది

# నవీన్ యాదవ్ గెలుపు కోసం ముడుపు కట్టిన కాంగ్రెస్ నాయకులు

మేకార్తి దినపత్రిక నవంబర్6
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాఫ్ రెడ్డి ఆదేశాల మేరకు అభిషేకం లు చేసి పూజలు చేసి ముడుపు కట్టడం జరిగింది 50 వేల మెజారిటీ తో గెలువాలని పసుపు బండారి సమర్పించి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది .గెలిచినా తరువాత మొట్టమొదటి సారి మల్లన్న స్వామి ని దర్శించుకొని ముడుపు విప్పి మల్లన్న స్వామి దేవాలయం అభివృద్ధికి తోడ్పడి స్వామివారి కృపకు భాగస్వాములు అవుతారు. ముడుపు కట్టిన వారు మెరుగు శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా డీసీసీ ఉపాధ్యకులు, వజ్రోజు శంకరాచారి కొమురవెల్లి మాజీ డైరెక్టర్. యాత్ మండల అధ్యక్షులు ఎరపుల రాజు. కిరణ్. ప్రశాంత్. గంధమాల కనుకయ్య. మండల యుత్ సెక్రటరీ వంశీ పాలొగొన్నారు.

# కార్తీక పౌర్ణమికి ప్రగతి నగర్ శివాలయంలో భక్తుల రద్దీ:

మేకార్తి దినపత్రిక నవంబర్ 6



కొత్తగూడెం సంస్కృతికం:: కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రగతినగర్ శివాలయంలో బుధవారం కొత్తగూడెం స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు, కొత్తగూడెం 3 టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఏ.ఎస్.ఐ. బి.వి.ఆర్.రఘు ,పిసి భూక్యా జయాత్ర%శీ%, మద్దినేని వెంకటేశ్వర్లు,చౌరంగి శ్రీనివాస్, జడల కోటేశ్వరరావు లకు ఆలయ పూజారి కొండవీటి దత్తాత్రేయ శర్మ ఆశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కు లు తీర్చుకున్నారు

# ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం




మేకార్తి దినపత్రిక నవంబర్ 6
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

ప్రభుత్వ జూనియర్ కాలేజీ, సిద్దిపేటలో బాలురు మరియు బాలికలకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంపల్లి గ్రామానికి చెందిన పెద్దమనిషి బాల మల్లయ్య విద్యార్థులతో మాట్లాడుతూ "హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. హెల్మెట్ ధరించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు.. సీపీ ఆదేశాల మేరకు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను" అని చెప్పారు. బాల మల్లయ్య మాట్లాడుతుండగా విద్యార్థులు శ్రద్ధగా వింటూ, ఆయన మాటలతో ఆకట్టుకుని, చప్పట్లతో ప్రాంగణం మార్మోగించడం గమనార్హం. ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు చట్టబద్ధంగా లైసెన్స్ పొంది మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. చిన్న తప్పిదం కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి విద్యార్థి ట్రాఫిక్ రూల్స్‌ను గౌరవించి, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అధికారులు సూచించిన విధంగా ప్రతి విద్యార్థి కూడా రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని అన్నారు.

# పంచాయతీరాజ్ శాఖ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- తుది దశలో ఉన్న వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- వివిధ శాఖల పనులపై సమీక్ష సమావేశం

మేకార్తి దినపత్రిక నవంబర్ 06
సిరిసిల్ల ప్రతినిధి

పంచాయతీ రాజ్ (పీఆర్) ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో విద్యా శాఖ, పంచాయతీ, అంగన్వాడీ, ఆరోగ్య శాఖ భవనాలు, ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద జిల్లాలో మొదలు పెట్టిన పనులపై వివిధ శాఖల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో 49 అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు మంజూరు కాగా, పలు భవనాలు పూర్తి కాగా, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను పూర్తి చేసి, పిల్లలను ఆకట్టుకునే రంగులు వేయాలని, నీటి వసతి మిషన్ భగీరథ ద్వారా కల్పించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల పనులను వేగంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. భవిత కేంద్రాల భవనాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గడువు పెట్టి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 13 కేజీబీవీ ల్లో మంజూరు అయిన అదనపు తరగతి గదులు, మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చేయాలని సూచించారు.



ఎంపీ ల్యాడ్స్ కింద జిల్లాకు మంజూరు అయిన పనులను వెంటనే మొదలు పెట్టి 15 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పీ హెచ్ సీ లు, సబ్ సెంటర్ల పనులను పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించాలని సూచించారు. ఇంకా మొదలు పెట్టని పనులకు వెంటనే టెండర్లు చేయాలని, గడువులోగా పూర్తి చేయించి, ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పనులను పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ వినోద్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, జీ సీ డీ ఓ పద్మజ, డీ పీ ఓ షర్ఫుద్దీన్, డీ డ బ్ల్యూ ఓ లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారే ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

మేకార్తి దినపత్రిక నవంబర్ 6



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమల కుంట గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పల్లెల రామకృష్ణ ఇంటి ఎదుట ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ జూపల్లి రమేష్ ప్రారంభించారు. అనంతరం వైద్య సేవలు పొందిన ప్రజలు అర్హులైన 50 మంది మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం చోరీ కేసులో ఒకరు అరెస్ట్



మేకార్తి దినపత్రిక నవంబర్ 6

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అనంతారం గ్రామంలో దొంగిలించిన బైకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కె.అఖిల సిబ్బంది తనిఖీల్లో అనుమానస్పదంగా తిరుగుతున్న నాగు అనే వ్యక్తిని పట్టుకున్నారు. విచారణ చేపట్టగా మధ్యాహ్నం ఇంట్లో బయట పెట్టి ఉన్న మోటార్ సైకిల్ ను చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ హెచ్ ఓ యయాతి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన రవికుమార్ యాదవ్



మేకార్తి దినపత్రిక నవంబర్ 6

శేరిలింగంపల్లి డివిజన్, పాపిరెడ్డి నగర్ లోని సీనియర్ బీజేపీ నాయకులు టీ.నర్సిములు సోదరుని కొడుకు టీ.శేషాంక్ పుట్టినరోజు వేడుకలు, అలాగే తమ్ముని కూతురు షారోన్ తోట్టెల వేడుకలను టీ. నర్సిములు తన స్వగృహ ఆవరణలో అంగరంగ వైభవంగ నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్ఎల్ఏ రవికుమార్ యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ ఎల్లేష్ విచ్చేసి, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డీపీ. మోజెస్, డీపీ. ఆనందం స్వాములు, స్థానిక కాలనీవాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం తథ్యం.....

## మంత్రి వివేక వెంకటస్వామి, మైనంపల్లి హనుమంతరావు కలిసిన మెదక్ జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 6

మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, మైనంపల్లి హనుమంతరావు కలసి శాలువాతో సత్కరించారు వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం భారీ మెజారిటీతో గెలుస్తామని షేక్ పేట్ డివిజన్లో ప్రచారం భాగంగా ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధికి చూసి ఓటేయాలని పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలనలో అంత శూన్యమని ప్రజలు మేలు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఓటర్ శ్రేయస్సులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిట్కాలు మైపాల్ రెడ్డి బాలరాజు యాదవ్ అనిల్ ,విగ్నేష్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు

# ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన మహా కుంభమేళ

- 144 వ సంవత్సరానికి ఒక్కసారి వచ్చే మహాకుంభమేళా

మేకార్తి దినపత్రిక నవంబర్ 6




శ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహారాజు ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ఘనంగా నిర్వహించిన 144 వ సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా కార్యక్రమంలో భాగంగా ప్రయాగ్ రాజ్, త్రివేణి సంగమం వద్ద, సెక్టార్ నెంబర్ 5 రోడ్ నెంబర్ 15 వద్ద శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున కుంభమేళాలో మహా పుణ్య స్నానాలకు విచ్చేసే వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాల నుంచి లక్షలాదిమంది భక్తులకు శ్రీ కేదారేశ్వర ఆశ్రమం తరపున ఉచిత అల్పాహార సేవ ( ఇడ్లీ సాంబార్ చట్నీ ) జనవరి 6 నుండి ఫిబ్రవరి 14 వరకు 41 రోజుల పాటు ఉచితంగా అందజేయడం జరిగింది.అద్భుతమైన ఈ సేవలకు గాను వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ వారు లండన్ కేంద్రంగా శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజక బాలయోగి శ్రీరాములు మహారాజు కి గోల్డ్ మెడల్ మరియు అవార్డును ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, తెలంగాణ కోఆర్డినేటర్ శ్రీ వాల్గొట్ రాజు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమంలో అందజేశారని శ్రీ కేదారేశ్వర ఆశ్రమ కమిటీ సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా వేలాదిగా లక్షలాదిగా తరలివచ్చిన సమస్త మానవాళికి ఉచిత అల్పాహార సేవ అందించడం ఎంతో గొప్ప విషయమని, ఎంతో సేవా దృక్పథంతో, ప్రేమ పూర్వకంగా ఎంతో రుచికరమైనటువంటి అల్పాహారాన్ని సమస్త భక్తుల సహాయ సహకారాలతో అందించి ఇంత గొప్ప ఆశ్రమాన్ని నిర్మించి అనేకమైన ఆధ్యాత్మిక సామాజిక సేవలు చేస్తున్న రాములు మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డ్స్ నేషనల్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.శ్రీ రాముల మహారాజు కి వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ అవార్డు గోల్డ్ మెడల్ అందజేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని , ఇంత గొప్ప ఆధ్యాత్మిక, సామాజిక సేవలు నిస్వార్ధంగా నిర్వహిస్తున్న రాములు మహా రాజు కి ఈ అవార్డులు అందజేయడం మా యొక్క పూర్వజన్మ సుకృతమని ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్, వాల్గొట్ రాజు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

మేకార్తి దినపత్రిక నవంబర్ 6




అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐజాక్, జనరల్ సెక్రటరీ అజయ్ నేతృత్వంలోని జూనియర్ డాక్టర్ల బృందం, మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో కలిశారు మెడికల్ పీజీ మేనేజ్మెంట్ కోటాలో 85 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని జూడాలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.తమ దశాబ్దకాల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపారు.ఈ నిర్ణయంతో స్థానిక డాక్టర్లకు పీజీ సీట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని, తద్వారా రాష్ట్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగుతుందని జూడాలు తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల బలోపేతానికి, నాణ్యమైన మెడికల్ విద్యను అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జూడాలు అభినందించారు.
ఇటీవలే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్లు పెంచడం, టీచింగ్ ఫాకల్టీ నియామకం, జూనియర్ డాక్టర్లు - సీనియర్ రెసిడెంట్లకు స్టైఫండ్ 15 శాతం పెంచిన విషయాలను జూడాలు గుర్తు చేశారు.ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కాలేజీల్లో సౌకర్యాలు పెరిగాయని, దీంతో ఇటీవల జరిగిన అసెస్మెంట్లో ఒక్క సీటును కూడా నేషనల్ మెడికల్ కమిషన్ తగ్గించలేదని జూడాలు గుర్తు చేశారు.

# రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు

- సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేస్తాం
- కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కేంద్రాల నిర్వాహకులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



మేకార్తి దినపత్రిక నవంబర్ 06

సిరిసిల్ల ప్రతినిధి

సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు, వసతులు, ధాన్యం తరలింపు తదితర అంశాలపై ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్ కేంద్రాల నిర్వాహకులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలు పరిశీలించాలని, ఏమైనా స్థానిక ఇబ్బందులు పరిష్కరించాలని, ఇంకా ఏమైనా ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈరోజు వరకు జిల్లాలోని ఆయా కొనుగోలు కేంద్రాల్లో 37,050 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డిఓ శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాప్,లాడ్జీ లలో పోలీసు నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు

- గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తప్పవు టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్

మేకార్తి దినపత్రిక నవంబర్ 06

సిరిసిల్ల ప్రతినిధి



సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాన్ షాపులు, లాడ్జీలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ఫోర్స్ సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ తెలిపారుఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...జిల్లాలో గంజాయి లాంటి పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,టాస్కోర్స్ సిబ్బంది మత్తు పదార్థాలను గుర్తించే నార్కోటిక్ జాగిలలతో తరచు జిల్లా పరిధిలో ఉన్న లాడ్జిలలో,పాన్ షాప్,కిరాణా షాప్ లలో,బస్టాండ్ ప్రాంతాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో విస్తృత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్ధాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారుజిల్లాలో గంజాయి రవాణా చేసిన,అమ్మిన,సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# జనస్పందనే మా బలం నవీన్ యాదవ్ విజయం ఖాయం

మేకార్తి దినపత్రిక నవంబర్ 06 హైదరాబాద్




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఇంటింటి గడపగడప నా ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ లో ప్రచారంలో పాల్గొన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శీనన్న తో కరీంనగర్ పార్లమెంట్ కో.కన్వీనర్.కనమేని చక్రధర్ రెడ్డి పాల్గొని ప్రజలతో చర్చిస్తూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ కి మద్దతు ఇవ్వాలని కోరారు కాంగ్రెస్ పార్టీ మాత్రమే జూబ్లీహిల్స్ అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారుమీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు ఓటు వేసి . నవీన్ యాదవ్ గెలిపియాలని ప్రజలను కోరడం జరిగినది



# వందరోజుల్లో షూటింగ్ పూర్తి చేస్తారట?

'ది రాజాసాబ్' దాదాపు పూర్తికావచ్చింది. 'ఫౌజీ'ని కూడా ఫినిష్ చేసే పనిలో బిజీగా ఉన్నారు ప్రభాస్. దీని తర్వాత 'స్పిరిట్' సెట్‌లోకి ఎంటరవుతారాయన. ఇందులో పవర్‌ఫుల్ కాప్‌గా ప్రభాస్ నటించబోతున్నారు. నిజానికి 'స్పిరిట్' వర్క్ ఎప్పుడో మొదలైంది. ప్రీప్రొడక్షన్ వర్క్‌కు ఎక్కువ సమయం తీసుకోవడం దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా టస్టైల్. బౌండ్ స్క్రిప్ట్‌ని చేత పట్టుకొని పక్కా ప్లానింగ్‌తో ముందుకెళ్తారాయన. ఈ సినిమాకు సంబంధించిన సెట్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ నేతృత్వంలో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశారు. ఒక్కసారి షూటింగ్ మొదలుపెడితే, సరిగ్గా వందరోజుల్లో చిత్రీకరణ మొత్తం కంప్లీట్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు సందీప్‌రెడ్డి వంగా, 'యానిమల్' సినిమా షూటింగ్‌ని కూడా ఆయన కేవలం వందరోజుల్లోనే ముగించారట. అదే



విధానాన్ని 'స్పిరిట్' విషయంలోనూ అవలంబిస్తున్నారాయన. త్వరలోనే సినిమా షూటింగ్ మొదలుకానున్నది. ఇదిలావుంటే.. ఇందులోని యాక్షన్ సన్నివేశాల కోసం ప్రభాస్ కొత్త గెటప్‌ని ట్రై చేస్తున్నారట. ఈ సీక్వెన్స్‌లో ప్రభాస్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉండేలా సందీప్ ప్లాన్ చేశారని వినికిడి. త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటించనున్న ఈ చిత్రంలో దక్షిణాదికి చెందిన కొందరు అగ్ర నటులు భాగం కానున్నారని తెలిసింది. టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంయుక్త నిర్మాణంలో ఈ సినిమా రూపొందుతున్నది.


## ఉత్కంఠకు గురిచేసే నల్లబంగారం

నటి సంయుక్త మీనన్ నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామాకు 'ది బ్లాక్ గోల్డ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. యోగేష్ కె.ఎం.సి దర్శకుడు. రాజేశ్ దండా నిర్మాత. సంయుక్త మీనన్ స్వయంగా ఈ సినిమాను సమర్పిస్తున్నారు. ఇది కొత్త కాన్సెప్ట్‌తో కూడుకున్న థ్రిల్లర్ అనీ, సంయుక్త డైనమిక్ పాత్రలో కనిపిస్తుందని, ఇందులో ఆమె యాక్షన్ సీన్స్‌లో కూడా నటించిందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రానికి కెమెరా: ఎ.వసంత్, సంగీతం: సామ్.సిఎస్, సహ నిర్మాత: సింధు మాగంటి.

# యూత్‌ఫుల్ యుఫోరియా



నూతన నటీనటులతో అగ్ర దర్శకుడు గుణశేఖర్ తెరకెక్కిస్తున్న యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'యుఫోరియా'. భూమిక చావ్లా, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచిలి, అడ్డాల పృధ్వీరాజ్, కల్పలత, సాయిశ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాశ్, నవీనారెడ్డి, లికిత్ నాయుడు ముఖ్య పాత్రధారులు. ఇప్పటికే ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. డిసెంబర్ 25న సినిమా విడుదల కానున్నదని తెలియజేస్తూ రిలీజ్ డేట్ పోస్టర్‌ని దీపావళి పండుగ సందర్భంగా మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఓవైపు భూమిక నవ్వుతూ కనిపిస్తున్నది. మరోవైపు పిల్లాడితో ఆడుతూ కనిపిస్తున్నది. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చే సినిమా అని, ఇందులో వినోదంతోపాటు చక్కని సందేశం కూడా ఉంటుందని గుణశేఖర్ తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: నాగేంద్ర కాశీ, కృష్ణహరి, కెమెరా: ప్రవీణ్ కె.పోతన్, సంగీతం: కాలభైరవ, సమర్పణ రాగిణి గుణ, నిర్మాతలు: నీలమ గుణ, యుక్తా గుణ.




# ధ్రువ్ విక్రమ్ బైసన్ నయా పోస్టర్ వైరల్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం బైసన్ . స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు మారి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ అక్టోబర్ 24న గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ మూవీ లవర్స్‌లో ఎక్జయిట్‌మెంట్‌ను పెంచేస్తున్నారు మేకర్స్. రిలీజ్‌కు ఇంకా ఐదు రోజులే ఉన్ననేపథ్యంలో కొత్త పోస్టర్ షేర్ చేశారు. ఆ మృగం మేల్కొనడానికి ఇంకా 5 రోజులు మాత్రమే ఉంది.. అంటూ రిలీజ్ చేసిన నయా పోస్టర్‌లో సినిమాలోని పాత్రలు ఎలా ఉండబోతున్నాయో మరోసారి హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. షార్ట్ హెయిర్‌లో ధ్రువ్ విక్రమ్, పల్లెటూరి అమ్మాయిగా అనుపమ పరమేశ్వరన్ కనిపిస్తుండగా.. మిగిలిన పాత్రలు, యాక్టర్లకు సంబంధించిన లుక్స్ క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ధ్రువ్ విక్రమ్ టీం ఈ సారి గట్టిగానే బాక్సాఫీస్‌ను షేక్ చేసేందుకు రెడీ అవుతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే షేర్ చేసిన బైసన్ లుక్‌లో బ్యాక్ డ్రాప్‌లో అడవిదున్న కనిపిస్తుండగా.. దాని ముందు కండలు తిరిగిన దేహంతో రన్నింగ్‌కు రెడీ అన్నట్టుగా ఉన్న ధ్రువ్ విక్రమ్ స్టిల్ హైప్ క్రియేట్ చేస్తోంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com